క్లుప్తంగా

తెగుళ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సోయా పంటకు తెగుళ్ల వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రజాపతి సూచించారు. శనివారం మండలంలోని తిమ్మాజీవాడి గ్రామంలో సోయ పంటను పరిశీలించారు. ప్రధానంగా సోయలో తెల్ల దోమ వ్యాప్తి చెందుతుందన్నారు. దీని నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు మోతీరాం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో ప్రత్యేక సభలు ఏర్పాటు చేసి సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అడిషినల్ ఎస్పీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీఎస్‌కు సంబంధించిన రికార్డుల వివరాలు, కేసుల పురోగతిని పరిశీలించారు. ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కామారెడ్డి రక్తదాతలకు పురస్కారాలు



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదాతల సేవలకు గాను శనివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ హైదరాబాద్ వైశ్య హాస్టల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం, పురస్కారాలు అందజేసింది. కామారెడ్డి నుంచి డాక్టర్ ఎన్ బాలు, డాక్టర్ పుట్ల అనిల్, జమీల్ హైమద్, గంప ప్రసాద్, ఎర్రం చంద్రశేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, కిరణ్, సాయి, రమణలున్నారు. ఐవీఎఫ్ తరపున రాష్ట్రంలో 73 మంది రక్తదాతలకు పురస్కారాలు అందజేశారు. ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, చైర్మన్, గంజి రాజ మౌళి గుప్తా, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హోమియో వైద్యశిబిరం

కామారెడ్డి అర్బన్ :కామారెడ్డి నిజాంసాగర్ రోడ్డులోని కల్కి ఆలయంలో ఈనెల 21న ఆదివారం శ్రీపరంజ్యోతి మానవ సేవా సమితి , శ్రీరాఘవేంద్ర హోమియో క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ పల్స హరీష్‌గౌడ్ తెలిపారు. హోమియో వైద్య శిబిరంలో వర్షకాలం సీజనల్ వ్యాధులైన డెంగీ, చికున్‌గున్యా వ్యాధుల నివారణకుమందులు ఇస్తామన్నారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ



బాన్సువాడ రూరల్ : మండలంలోని వివిధ గ్రామా ల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులుగా బదిలీ అయ్యారు. వీరికి శనివారం బాన్సువాడ ఆర్డీవో రమేశ్ రాథోడ్ వీడ్కోలు పలికారు. మండలంలోని బుడిమి, నాగారం, పులిగుండుతండా, దేశాయిపేట్, ఇబ్రాహీంపేట్ తండా, పోచారం జీపీ కార్యదర్శులను శనివారం మండల ప్రత్యేకాధికారి హోదా లో ఆర్డీవో రిలీవ్ చేశారు. ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణరెడ్డి, ఉన్నారు.

కామారెడ్డి రూరల్ : ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా ఐదుగురు జీపీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. ఎంపీవో మలహరి లింగంపేట మండలానికి, నర్సన్నపల్లిలో పనిచేస్తున్న నవనీత లింగాయిపల్లికి, క్యాసంపల్లి తండాలో పనిచేసే కార్యదర్శి సరస్వతి గాంధారి మండలం బ్రాహ్మణపల్లికి, శాబ్దిపూర్‌లో పనిచేసే గణేష్ సదాశివనగర్ మండలం కుప్రియాల్‌కు, కోటాల్‌పల్లి కార్యదర్శి గంగుబాయి మాందాపూర్‌కు, లింగాయిపల్లి జీపీ కార్యదర్శి అనిల్ షేరీ బీబీపేటకు బదిలీ అయ్యారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మి తనిఖీ చేశారు. సదరు అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రీస్కూల్‌లో విద్యబోధన తీరును తెలుసుకున్నారు. అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం రాంచందర్



తాడ్వాయిలోని కృష్ణాజీవాడి పాఠశాలలో..



మాచారెడ్డిలోని అక్కాపూర్‌లో..

పిల్లల చదువులపై దృష్టి సారించాలి

పిల్లల చదువులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని, విద్యార్థులు సెల్‌ఫోన్లకు, టీవీలకు బానిస కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఇంట్లో హోంవర్క్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. సాయంత్రం పిల్లల కోసం తల్లిదండ్రులు గంటసేపు సమయం కేటాయించాలన్నారు. ఆయా మండలాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.



పెద్దకొడప్‌గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అధికారి



బోర్లంలో విద్యార్థులకు యూనిఫాంలు అందిస్తున్న ఉపాధ్యాయులు



పెద్దమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో..

అవయవదానం చేసిన కుటుంబానికి ప్రశంసాపత్రం

భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున శనివారం అవయవదాన ప్రశంసాపత్రాన్ని ఎంపీడీవో అందజేశారు. ప్రవీణ్ బ్రెయిన్‌డెడ్ కాగా ఆయన కుటుంబీకుల అనుమతితో అవయవదానం చేసిన విషయం తెలిసిందే. జీవన్‌దాన్ పేరుతో మెట్టు ప్రవీణ్ సతీమణి రేఖ అవయవదాన ప్రశంసా పత్రాన్ని ఎంపీడీవో అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మెట్టు ప్రవీణ్ అవయవదానంతో నలుగురు వ్యక్తులకు ఆయన అవయవాలు ఉపయోగపడ్డాయని, దీనికి సమ్మతించిన ఆయన కుటుంబం ఆదర్శప్రాయమన్నారు. పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఇప్పటి వరకు ఇద్దరు అవయవాలను వారి కుటుంబీకులు దానం చేశారని, జిల్లాలో కేవలం పెద్దమల్లారెడ్డి నుంచే అవయవదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, నారాయణ హృదయాలయ ఆస్పత్రి కో–ఆర్డినేటర్ లక్ష్మి వైద్యసిబ్బంది శ్రీనివాస్, సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.



ప్రవీణ్ కుటుంబానికి ప్రశంసాపత్రం అందిస్తున్న దృశ్యం

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలోని కాస్లాబాద్, వడ్లం గ్రామాల్లో పాఠశాలల్లో శనివారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి కిషోర్ సింగ్, బస్వరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



తాడ్వాయిలో మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్



నర్సన్నపల్లిలో పనులను పరిశీలిస్తున్న ఎంపీవో

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే సీజనల్ వ్యాధులు వస్తాయని డీపీవో శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం తాడ్వాయి మండల కేంద్రంలో పర్యటించారు. గ్రామంలో ఉన్న వాటర్‌ట్యాంకులు, ఓపెన్‌బావులు, డ్రె యినేజీలను పరిసరాలను పరిశీలించారు. గ్రా మాల్లో వాటర్‌ట్యాంకులను, డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీ, ఎంపీవో హెప్సీబా రాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శివలక్ష్మి, కార్యదర్శి బాలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్ : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో మలహరి సూచించారు. శనివారం మండలంలోని నర్సన్నపల్లి గ్రామంలో ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ డెంగీ, మలేరియా జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శి నవనీత ఉన్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని పారిశుద్ధ్య నిర్వహణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. కంపోస్ట్ షెడ్, దోమల మందు పిచికారి, ఆయిల్ బాల్స్ తయారీ తదితర అంశాలను పరిశీలించారు. ఎంపీవో సురేందర్ రెడ్డి, ఏపీవో మధు, జీపీ కార్యదర్శి మధవి లతపాల్గొన్నారు.

బాన్సువాడ : పట్టణంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను శనివారం ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. పురాతన ఇళ్లల్లో ఉండే పట్టణ వాసులు జాగ్రత్తలు పాటించాలన్నారు. సిబ్బంది హన్మాండ్లు, సతీష్ ఉన్నారు.



సదాశివనగర్‌లో..



బాన్సువాడలో..

రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



బాన్సువాడ : తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను శనివారం జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు గాదం సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లో జరిగిన సన్మాన కార్యక్రమానికి జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్లు తరలివెళ్లారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేటలో ఉన్నలో ఉన్న మత్స్య పారిశ్రామిక భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణానికి ఫిషరీస్ కమిషనర్ ప్రియాంకను కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పసుపుల సాయిలు, డైరెక్టర్లు మైశబోయి, సాయిలు, చింతల సాయిలు తదితరులున్నారు.

సౌత్‌క్యాంపస్‌లో వనమహోత్సవం



భిక్కనూరు : తెయూ సౌత్‌క్యాంపస్‌లో హరిత హారం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పుట్టిన రోజున, పెళ్లి రోజున ప్రతి ఏడాది తప్పనిసరిగా మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించి అవి పెద్దగా పెరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అధ్యాపకులు మోహన్‌బాబు, లలిత, హరిత, అంజయ్య యాలాద్రి, నారాయణ తదితరులున్నారు.

'రైతుబీమా'కు దరఖాస్తు చేసుకోవాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : రైతుబీమా పథకం–2024కు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని నాగిరెడ్డిపేట మండల వ్యవసాయాధికారి విజయశేఖర్ తెలిపారు. గత నెల 28వ తేదీ వరకు ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని నూతనంగా పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులతోపాటు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు పొందిన రైతులు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వ తేదీలోపు బీమా పథకంలో పేర్లనమోదు చేసుకోవాలన్నారు.

'రుణమాఫీ కాని రైతులు అధైర్యపడొద్దు'

కామారెడ్డి అర్బన్ : రైతుల రెండు లక్షల రుణ మాఫీపై రైతులు అధైర్యపడవద్దని కామారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్ అన్నారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. సాంకేతిక కారణాల వల్ల కొందరి రైతుల పేర్లు రానంత మాత్రన అధైర్యపడవద్దని, మండల, జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన పరిష్కార కేంద్రాల అధికారులను సంప్రదించాలని గోనే శ్రీనివాస్ సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం



ఎల్లారెడ్డి అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం చేయిస్తున్న సూపర్‌వైజర్ స్వరూప



కామారెడ్డి పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో..



నస్రుల్లాబాద్‌లో..

ఎల్లారెడ్డి : పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నీలారాణి, సావిత్రి తదితరులున్నారు.

నస్రుల్లాబాద్‌లో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీడీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ గౌరమ్మ మాట్లాడుతూ అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రతిభ పాఠశాలను తల్లిదండ్రులు చూపించామన్నారు. గత నెల రోజులుగా చిన్నారులు నేర్చుకున్న విషయాలను తల్లుల ముందు ప్రదర్శించామన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ : బీర్కూర్ మండలం కిష్టాపూర్ అంగన్‌వాడీ చిన్నారులకు బీజేపీ నాయకులు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సాయికిరణ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. బీజేపీ నాయకులు వినేశ్, సహదేవ్, సాయిరెడ్డి, రాజు, నవీన్, సందీప్, గ్రామ శక్తి కేంద్ర ఇన్‌చార్జి రవి ఉన్నారు.

రాజీవ్‌నగర్‌లో..

కామారెడ్డి అర్బన్ : అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణం రాజీవ్‌నగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారి బావయ్య, సూపర్‌వైజర్ కవిత, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.



కిష్టాపూర్‌లో చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆధ్యాత్మికం

నేడు మహంకాళి అమ్మవారికి బోనాలు



దోమకొండ : దోమకొండలోని చాముండేశ్వరి అమ్మవారి ఆలయం బోనాల ఉత్సవాలకు ముస్తాబైంది. ఆదివారం ఘనంగా బోనాలు తీయడానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మహంకాళి అమ్మవారుగా పేరుగాంచిన ఇక్కడ ప్రతియేటా ఆషాఢమాసంలో పౌర్ణమి తర్వాత వచ్చే ఆదివారం బోనాలు తీయడం అనవాయితీగా వస్తుంది. ఆదివారం ఉదయం 6 గంటలకు పోతరాజులతో ఘటం ఊరేగింపు ప్రారంభిస్తారు. 11 గంటల వరకు భవిష్యవాణి, పోతరాజులు జీవాలను గావుపట్టే కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటల నుంచి బోనాలను ఊరేగించడం ప్రారంభిస్తారు.

బీబీపేటలో..



బీబీపేట : మండల కేంద్రంలో నేడు మహంకాళి ఉత్సవాల సందర్భంగా ఆలయాలు ముస్తాబయ్యాయి. నేడు ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు రంగం ఎక్కడం, బోనాల ఊరేగింపు జరగనుంది. ఇప్పటికే ఉత్సవాలకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలను ఆలయ కమిటీ సభ్యులు చేశారు. బీబీపేట గ్రామము మొత్తం ప్రతి ఇంటికి ఒకటి బోనం చొప్పున ఘనంగా బోనాలను ఊరేగించనున్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం



కామారెడ్డి అర్బన్ : స్థానిక గంజ్ వర్తక సంఘం హనుమాన్ ఆలయంలో శనివారం ఉదయం హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం నిర్వహించారు. వర్షం పడుతున్నప్పటికీ భక్తులు పెద్దసంఖ్యలో హాజరై సామూహిక పారాయణం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. వివిధ ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, ఆలయ ప్రతినిధులు యెల్లంకి సుదర్శన్, యాద అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు గురుపౌర్ణమి

బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో ఉన్న శ్రీ హనుమాన్ సాయి ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సంగమేశ్వర్ గుప్తా తెలిపారు.

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామ సాయిబాబ ఆలయం వద్ద గురుపూజోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బాపురెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

సరస్వతి శిశుమందిర్‌లో..



కామారెడ్డి రూరల్ : ఆషాఢ పౌర్ణమి వేద వ్యాసుని పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో గురుపూర్ణిమ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువు యొక్క విశిష్టత గురువుల పట్ల విద్యార్థుల యొక్క విధేయత గురించి శ్రీ సరస్వతీ విద్యా పీఠం ఇందూర్ విభాగ్ శైక్షాణిక్ ప్రముఖ్ పక్కి శ్రీనివాస్ వివరించారు. విద్యార్థులందరూ ఆచార్యలను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు నాగభూషణం, అకడమిక్ ప్రిన్సిపల్ నగేష్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మెహందీ..

భిక్కనూరు : ఆషాఢమాసం సందర్భంగా భిక్కనూరు మండల కేంద్రంలో వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం మెహందీ కార్యక్రమను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గోరింటాకును రోలులో వేసి రోకలితో దంచారు. మెహందీ పాటలు పాడారు. తదుపరి మహిళలు గోరింటాకును చేతులకు పెట్టుకున్నారు. తదుపరి మహిళ సంఘం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.



భిక్కనూరులో వాసవి మహిళ సంఘం ఆధ్వర్యంలో గోరింటాకును దంచుతున్న మహిళలు

సంక్షిప్తం

ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : జిల్లా కేంద్రంలో శనివారం తన నివాసంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును నూతనంగా ఎన్నికైన తాడ్వాయి బీఎంసీ చైర్మన్ గడ్డంసాయిరెడ్డి కలిశారు.ఎమ్మెల్యే మదన్‌మోహన్ సాయిరెడ్డి ని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి,నాయకులు నర్సారెడ్డి, నరేందర్‌రెడ్డి, రాంచంద్రం తదితరులున్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

బాన్సువాడ : టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదును శనివారం బాన్సువాడలో నిర్వహించారు. మున్సిపల్ ఉద్యోగుల సభ్యత్వం తీసుకున్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో బాన్సువాడలో టీఎన్జీవో భవనం నిర్మించుకున్నామని మండల అధ్యక్షులు వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అనీల్, తుల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



పిట్లం(జుక్కల్) : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు ఎంఈవో దేవిసింగ్ సూచించారు. మండలంలోని కుర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడికి సన్మానం



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన హోలియా దాసరిసంఘం, బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం నూతనంగా ఎన్నికైన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు భోజన్నగారి రాజు పాటిల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పోచయ్య, నర్సింలు, గంగయ్య రాములు, లక్ష్మణ్, బీజేపీ శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులున్నారు.

బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు..



భిక్కనూరు : మండలంలోని సిద్దరామేశ్వరనగర్ గ్రామంలో బదిలీపై వెళ్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను పంచాయతీ కార్యదర్శులను శనివారం సన్మానించారు. బదిలీపై వెళ్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు రజిత, మధుమిత, పంచాయతీ కార్యదర్శులు రేణుక, సౌందర్య, సౌజన్యను శాలువలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురా లు గజ్వెల్లీ మీనా దుర్గాబాబు, డ్వాక్రా మహిళ సంఘం అధ్యక్షురాలు వరలక్ష్మి తదితరులున్నారు.